# అభాగ్యులు.. ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు






- రెక్కాడితే గానీ డొక్కాడని స్థితి
- గూడు లేని కుటుంబ గోడు
- ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని బతుకులు
- గృహలక్ష్మి పథకంతో అదుకొమ్మని గోడు వెళ్లబోసుకున్నా జీవులు

భువనగిరి జిల్లా బ్యూరో, 06(తీన్మార్ న్యూస్):

ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తూ, ఓ కుటుంబం ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని జీవిస్తుంది. వివరాల్లోకి వెళ్లితే యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల పరిధిలోని నిధాన్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీకి కూత పెట్టు దూరంలో అర కొర జీవితం గడుపుతున్న ఓ కుటుంబ దుస్థితి. గ్రామంలోని సల్ల మల్లయ్య చిన్న కొడుకు శ్రీను (34), కి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కూతురు కలరు. వీరి కుటుంబ పరిస్థితి రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి. ఉండాటానికి పూర్తిగా కూలిపోయి, ఎప్పుడు కూలీ మీద పడుతోందో తెలియని పరిస్థితుల్లో ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని జీవనం గడుపుతున్నారు. ఇల్లుకి కొన్ని చోట్ల రేకు డబ్బాలు అడ్డు పెట్టుకొని, బస్తాలు అడ్డం కట్టుకుని, వర్షం వస్తె చెప్పలేని స్థితిలో కుటుంబం జీవిస్తుంది. శ్రీను భార్య కి మతిస్థిమితం లేక ఏమీ చేస్తాదో, ఎప్పుడు ఎలా ఉంటాదో తెలియని పరిస్థితుల్లో, శ్రీను ముగ్గురు పిల్లలను చూసుకుంటూ ఉంటున్నారు. ఇల్లు మొత్తం కూలిపోయి ఉన్నది, ఎప్పుడు మట్టిపెళ్ళలు మీద పడతాయి తెలియదు, వర్షం వస్తె అంతే సంగతి, పడిగాపులు ఉండాల్సిందే, కూలిన ఇల్లు 220 గజాల స్థలంలో మూడు భాగాలుగా చేసుకుని వేరు వేరుగా జీవనం గడుపుతున్నారు. కోతం పాడయిపోయిన ఇల్లు, కానీ వీరికి ఇల్లు లేకపోవడం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన గృహలక్ష్మి పథకంతో మాకు వర్తింపజేసీ, ఇల్లు కట్టుకోవడానికి సహాయ సహకారాలు అందజేయగలరని, మాకు ఒక గూడు ను ఏర్పడుచమని, కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. మా కుటుంబం దీనమైన స్థితిలో జీవనం గడుపుతున్నమని, మా కుటుంబాన్ని ప్రభుత్వ పథకాల ద్వారా ఆదుకోవాలని వేడుకున్నారు. వీరి జీవన విధానం మొత్తం ప్రస్తుత పరిస్థితులకు బిన్నంగా ఉంది.

## ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే చిరుమర్తి




రామన్నపేట, జూలై 06(తీన్మార్ న్యూస్):

మండలంలోని నిధాన్ పల్లి గ్రామంలో నారపాక సోమరాజు గురువారం మరణించగా విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహానికి పూలమాలవేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి, నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎల్లంకి సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ అమీర్, బిఆర్ఎస్ నాయకులు కడారి స్వామి యాదవ్, కన్నెబోయిన బలరాం, ఆవుల శ్రీధర్, వర్కల మొగులయ్య, కొండ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.మురళి మోహన్



భువనగిరి జిల్లా ప్రతినిధి, జూలై 06(తీన్మార్ న్యూస్):

సంఘటిత, అసంఘటిత రంగంలోని కార్మికులకులందరూ న్యాయపరమైన సలహాలు సూచనలు కొరకు న్యాయ సేవాధికార సంస్థ ను సంప్రదించాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.మురళీ మోహన్ పిలుపునిచ్చారు. భువనగిరి కి చెందిన భవన నిర్మాణ కార్మికురాలు గుణమైన లక్ష్మి లేబర్ కార్డు కొరకు మీ సేవ లో దరఖాస్తు చేసుకున్నా, వివిధ కారణాల వల్ల లేబర్ కార్డు రాకపోవడంతో, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ కృషి చేసి తెచ్చిన లేబర్ కార్డును భవన నిర్మాణ కార్మికురాలు గుణమైన లక్ష్మి కి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత రంగంలోని కార్మికులకులందరూ జిల్లా కలెక్టరేట్ లోని కార్మికశాఖ కార్యాలయంలో సంప్రదించి, తప్పనిసరిగా లేబర్ కార్డు పొందాలని ఆయన కోరారు. లేబర్ కార్డు ద్వారా లభించే అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్, భవన్ నిర్మాణ కార్మికురాలు లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిభట్లలో పర్యటించిన మర్రి నిరంజన్ రెడ్డి

- ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలి



ఇబ్రహీంపట్నం, జూలై 06(తీన్మార్ న్యూస్):

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని ఆదిభట్ల మున్సిపాలిటీ లో గురువారం రోజు ఉదయం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి పారిశుద్ధ కార్మికులతో కలిసి కాలనీలలో ఉన్న మరుగును పరిశీలించి చెత్తాచెదారం ను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్నందున ముందు జాగ్రత్తగా మురికి కాలువలను శుభ్రం చేయించి, ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. వర్షాకాలంలో పరిశుభ్రత పాటించకపోవడం వలన సీజనల్ వ్యాధులు వ్యాప్తిచెందే అవకాశం ఉన్నందున ముఖ్యంగా ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతను పాటించి సహకరించాలన్నారు. ముఖ్యంగా మర్రి నిరంజన్ రెడ్డి మురికి కాలువలపై చెత్త, చెదారం ఉన్న పరిసర ప్రాంతాలలో దోమల నివారణకు మందును,బ్లీచింగ్ పౌడర్ ను చల్లిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ సిబ్బంది మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



- యాచారం మండలం ఎంపీడీవో ఆఫీస్ ముందు పంచాయతీ కార్మికుల సమ్మె
- కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి,వేతనాలు పెంచాలి

యాచారం, జూలై 06(తీన్మార్ న్యూస్):

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలి, వేతనాలు పెంచాలని, కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో భాగంగా గురువారం రోజు యాచారం మండలం ఎంపీడీవో ఆఫీస్ ముందు గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్ హాజరై సమ్మె ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో 50వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. వీరిలో పారిశుద్ధ్య కార్మికులు, స్లిప్పర్లు, ఆపరేటర్లు, ఎలక్ట్రిక్ డ్రైవర్లు, కారోబార్లు, బిల్ లెటర్స్ వివిధ కేటగిరిలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. వీరందరూ పేద బలహీన వర్గాలకు చెందినవారని, గ్రామాలలో చెత్తాచెదారం మానవులు జంతువుల మల్లం కూలిపోయిన శవాల తొలగింపులు మురికి కాలువలను శుభ్రం చేస్తూ నిత్యం మల్లీనాలలో సహజీవనం చేస్తున్నారు. భారత రాజ్యాంగం పరిశుద్ధ పనులు చేస్తున్నా వారికి ప్రభుత్వం ఉపాధి కల్పించాలని, స్థిరమైన వేతనాలు ఇవ్వాలని చెబుతున్నప్పటికీ ఆ బాధ్యత నుండి ప్రభుత్వాలు తప్పుకుంటున్నాయని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలి. ప్రభుత్వ ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలి. పిఆర్సి లో నిర్ణయించిన మినిమన్ బేసిక్కు రూ.19000/- లు వేతనం చెల్లించాలి. ఆ లోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్విప్పర్లకు రూ.15600/- లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రినిక్సులు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లకు రూ.19500/- లు నిర్ణయించాలని అన్నారు. కారోబార్ బిల్లు కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలి. జీ ఓ నెంబర్ 51 సవరించాలి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి, పాత కేటగిరి అన్నిటిని యధావిధిగా కొనసాగించాలి. ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి రూపాయలు 10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే ఇవ్వాలి దీన్ని పోస్ట్ ఆఫీస్ భీమా పథకం ద్వారా చెల్లించాలి. ప్రమాదంలో మరణించిన కార్మికునికి దహన సంస్కారాలకు 30 వేల రూపాయలు ఆర్థిక సాయం, కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం, ఇన్సూరెన్స్ పథకాన్ని 5 లక్షలకు పెంచాలి. గ్రామపంచాయతీలలో వేతనం పెంపుకు అనుమతి ఇవ్వాలి. వివిధ గ్రామపంచాయతీలో కొత్తగా నియమించిన కార్మికులకు వేతనాలు పెంచాలి అవసర ప్రతిపాదిక కొత్తగా నియమించే వారికి గ్రామపంచాయతీ తీర్మానం చేసి డిపిఓ అనుమతి తర్వాత నియామకాలు జరగాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలి గ్రామపంచాయతీ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలు అమలు చేయాలి.వయసు మారిందన్న హోక్కుతో కార్మికులను తొలగిస్తే ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి అని పలు డిమాండ్లను తెలియజేసారు. ఈ యొక్క కార్యక్రమంలో ధర్మానగూడ సర్పంచ్ భాషయ్య, పిఎన్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంజై వినోద్ కుమార్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి గణేష్ జిల్లా నాయకులు భూషణ్, మహేందర్, బుగ్గ రాములు, ఉప సర్పంచ్ పాండు చారి, నరేందర్, రాము, కృష్ణ, జగన్, లాలు, గ్రామపంచాయతీ కార్మికులు తధితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తాడిపర్తి మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్



యాచారం, జూలై 06(తీన్మార్ న్యూస్):

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, యాచారం మండలం, తాడిపత్రి గ్రామ మాజీ సర్పంచ్ పరీక్షన్ రెడ్డి ఇటీవలే కాలు ఫ్రాక్చర్ అవ్వడంతో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ గురువారం బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి తో కలిసి వారి నివాసానికి వెల్లి పరామర్శించారు. ఈ సందర్భంగా పరీక్షన్ రెడ్డి అరోగ్య పరిస్థితులను క్యామ మల్లేష్ అడిగి తెలసుకున్నారు. క్యామ మల్లేష్ మాట్లాడుతు పరీక్షన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో యాచారం జెడ్పిటిసి జంగమ్మ యాదయ్య, బిలకంటి శేఖర్ రెడ్డి, పాశ్చ బాషా, గ్రామశాఖ అధ్యక్షులు మల్లేష్, ప్రధాన కార్యదర్శి పాండు, మాజీ సర్పంచ్ వెంకటమ్మ, డైరెక్టర్ శశికళ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



రామన్నపేట, జూలై 06(తీన్మార్ న్యూస్):

మండలంలోని నిధానపల్లి గ్రామానికి చెందిన నారపాక సోమరాజు (35)మృతి చెందగా గురువారం నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రగాఢ సానుభూతి తెలిపి, 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండ మల్లయ్య, వర్కాల శ్రీను, భాషమల్ల రాజు, నారపాక రమేష్, నారపాక రాజు, నారపాక రవి, వర్కాల రవి, సంకు లింగయ్య, ఏకుల రామస్వామి, నకిరేకంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె సైరన్ మోగించిన గ్రామపంచాయతీ ఉద్యోగ,కార్మికులు





- నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె

**హసన్ పర్తి, జూలై 06(తీన్మార్ న్యూస్):**

హనుమకొండ జిల్లా, హసన్ పర్తి మండలం, జెఏసి ఆధ్వర్యంలో హసన్ పర్తి ఎంపీడీఓ కార్యాలయం ముందు టెంటు వేసుకొని సమ్మె ప్రారంభించారు. చాతల్ల సదానందం రాష్ట్ర జెఏసి కోశాధికారి ఉద్యోగ కార్మికులకు పూలమాలలు వేసి సమ్మె ప్రారంభించారు. హసన్ పర్తి మండల గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు నాయకులు సిఐటియు, టిజిపికెబియు, ఏఐటియుసి, ఐ ఎఫ్టియు నాయకులు అందరూ పాలుగొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చాతల్ల సదానందం మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను అందరిని పర్మినెంట్ చేయాలి. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ పంచాయితీ కార్యదర్శిగా నియమించాలి. పీఆర్సీలో నిర్ణయించిన ప్రకారంగా జీవో నెంబర్ 60 ప్రకారం సపాయి, స్వీపర్లకు రూ.15,600/- కారొబార్ బిల్ కలెక్టర్లకు, పంపు ఆపరేటర్లకు, ఎలక్ట్రీషియన్, డ్రైవర్లకు రూ.19,500/- జీతం ఇవ్వాలి. పంచాయితీ సిబ్బందికి అందరికి 10 లక్షల బీమా పాలసీ కల్పించాలి. ఆరోగ్య భద్రత కల్పించాలి. జీవో నెంబర్ 51 ను పూర్తిగా రద్దు చేయాలి. గ్రామపంచాయతీ లో పనిచేసే వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి. కారోబార్, బిల్ కలెక్టర్లను ఎం పిడ్డబ్ల్యు నుండి మినహాయించి సహాయ కార్యదర్శి గా ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి తగరం శివ, హసన్ పర్తి మండల అధ్యక్షులు బండి రమేష్, మండల నాయకులు కుక్కముడి నరేష్, కుమార్, రేణుక, రమేష్, రవీందర్, ప్రభాకర్, కొమురయ్య, ప్రవీణ్, హసన్ పర్తి మండల అన్ని గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె

- జీవో నెంబర్ 51 రద్దుచేసి జీవో నెంబర్ 60 అమలు చేయాలి




**గుండాల, జూలై 06(తీన్మార్ న్యూస్):**

యాదాద్రి భువనగిరి జిల్లా, గుండాల మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు శాఖపురం శేఖర్ మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానం రద్దు చేసి, కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని కార్మికుల మరణించినట్లయితే 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51 తీసుకువచ్చి కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెంటనే జీవో నెంబర్ 51 రద్దుచేసి, జీవో నెంబర్ 60 ప్రకారం బేసిక్ వేతనం 19వేల రూపాయలు చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇటికాల పరశురాములు, యామగాని గోపాల్, రాములు గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ భవనం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సునీత



**యాదగిరిగుట్ట రూరల్, జూలై 06(తీన్మార్ న్యూస్):**

చిన్న కందుకూరు మధిర గ్రామమైన బాపని గూడెంలో ముదిరాజు సంఘ భవనాన్ని గురువారం రోజున ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కొబ్బరి కాయ కొట్టు శంఖుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నుండి ముదిరాజుల కు పెద్దపీట వేస్తుందని అన్నారు. ముదిరాజ్ కుల భవనాన్ని రూ.5 లక్షల వ్యయంతో నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నమిలే రాజ్యలక్ష్మి రామచందర్, జడ్పిటిసి తోటకూరి అనురాధ, మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, ఎంపీటీసీ ఎర్ర పోచయ్య, యాదగిరిగుట్ట మండల బిఆర్ఎస్ యూత్ సెక్రటరీ జనరల్ భీమగాని నరసింహ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్ట మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్ కల్లెపల్లి మహేందర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గిరిబోయిన సిద్ధులు, కార్యదర్శి గడ్డం ఎల్లయ్య, ముదిరాజ్ కుల పెద్దమనిషి గడ్డం మల్లయ్య, గడ్డం పెద్దిరాజు, తోడేటి మల్లయ్య, పాల సంఘం మాజీ చైర్మన్, వార్డు సభ్యులు గడ్డం రమేష్, మాజీ వార్డు సభ్యులు తోడేటి రాజయ్య, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు గడ్డం నరసయ్య, ముదిరాజ్ కులస్తులు, పెద్ద సిద్ధులు, గడ్డం స్వామి, రేపాక, బిక్షపతి, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యులు దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి మరియు వర్ధంతి



- సుబేదారి ప్రణయ్ మార్గ్ లోనీ ప్రణయ్ భాస్కర్ స్మారక స్థూపనికి గణ నివాళులు
- రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యుల దాస్యం వినయ్ భాస్కర్

**హన్మకొండ, జూలై 06(తీన్మార్ న్యూస్):**

దివంగత మాజీ మంత్రి వర్యులు దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి, వర్ధంతి సందర్భంగా వడ్డేపల్లి ప్రణయ్ పార్క్ లో ప్రణయ్ భాస్కర్ అభిమానులు, కార్యకర్తలతో కలిసి వారి చిత్ర పటానికి పూలమాల వేసి దాస్యం వినయ్ భాస్కర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా అభివృద్ధి కొరకు మరియు ప్రతేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అహర్నిశలు కృషి చేశారు అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ వేదికగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన గొంతుని వినిపించారు అని అదే విధంగా ఆ రోజుల్లో తెలంగాణ ప్రాంత రైతుల మరియు కార్మికుల హక్కుల కోసం, సంక్షేమం కోసం కృషి చేసి తెలంగాణ ప్రజల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు, ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకున్నారు అని తెలిపారు.



## ఉనికి కోసమే కాంగ్రెస్, బిజెపిల విమర్శలు

- అభివృద్ధి అంటే ఏమిటో చూపిన కెసిఆర్

**సిద్దిపేట,జూలై6 :** ఉమ్మడి ఎపిలో తెలంగాణలో అన్నివర్గాలకు అన్యాయమే జరిగిందని, ఎరువులు, విత్తనాలు, కరెంటు కోసం రోడ్లెక్కిన విషయం తెలిసిందేనని అటవీ అభివృద్ధిశాఖ ఛైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి ఎన్నో కొత్త పథకాలను తెచ్చిన కేసీఆర్ ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ఉన్నారన్నారు. ఇంటింటికి మంచినీరు, నిరంతర కరెంట్, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కెసిఆర్ ఘనత అన్నారు. ఉనికికోసమే కాంగ్రెస్,బిజెపి నేతలు సిఎం కెసిఆర్‌పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు కావాలనే విమర్శలు చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ ప్రశ్నలకుముందు బిజెపి నేతలు సమాధానం ఇవ్వాలన్నారు. స్వార్థరాజకీయాల కోసమే బిజెపి విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఉనికిని చాటుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఉద్యమ సమయంలో ఆంధ్ర ప్రాంత నాయకులకు వంత పాడుతూ తెలంగాణకు ద్రోహం చేసిన విషయం ప్రజలు ఇంకా మరచిపోలేదని తెలిపారు. రాష్ట్రంలో అబివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని వంటేరు విమర్శించారు. కెసిఆర్ జాతీయ రాజకీయాలతో బిజెపిని దునుమాడడం ఖాయమన్నారు. బిజెపి డ్రామాలు ఇక బయటపడతాయని అన్నారు.

## బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్బగా ఘనంగా నివాళులు



- కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమం

**హన్మకొండ, జూలై 06(తీన్మార్ న్యూస్):**

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు భారతదేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగజీవన్ రాం వర్ధంతి కార్యక్రమం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బాబు జగజీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జగజీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త అని, భారత పార్లమెంట్ లో 40 ఏళ్లపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించిన గొప్ప వ్యక్తిఅని, దేశంలో ఎన్నో చట్టాలను ప్రవేశపెట్టిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ కి దక్కుతుందని అన్నారు. 1957 లో ఎస్సి, ఎస్టి లకు ప్రమోషాన్ లలో రిజర్వేషన్ మొదటి సారి అమలులోకి తెచ్చారు. ఆహార మంత్రి గా దేశాన్ని తీవ్ర దుర్భిక్షం కోరం నుండి తప్పించి మొదటిసారి హరిత విప్లవం వైపు నడిపించిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ దే అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సి డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పి.రామకృష్ణ, వరంగల్ వెస్ట్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రూపిరెడ్డి సాయిరెడ్డి, ఇప్పా శ్రీకాంత్, బొంత సారంగం, కూరాకుల భారతి, మాడిశెట్టి సతీష్, డివిజన్ అధ్యక్షులు గాండ్ల స్రవంతి, మహమ్మద్ జాఫర్, అన్నేశ్వరపు సురేందర్, వల్లపు రమేష్, నాయకులు కే.సమ్మయ్య, ప్రశాంత్, కనుకుంట్ల కృష్ణ, తడక సుమన్, బండారి మురళి,సంసాని వంశీ కృష్ణ, మహమ్మద్ నవీద్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ టార్గెట్ బాల్ పోటీలకు ఉమా శంకర్ ఎంపిక








**పెబ్బేరు, జూలై 06(తీన్మార్ న్యూస్):**

గత నెల ఏప్రిల్ లో జరిగిన ఉత్తర ప్రదేశ్ జిఎల్ఏ యూనివర్సిటీలో నిర్వహించిన సెలక్షన్ ప్రాబ్లమ్స్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి భారత జట్టుకు ఎంపికయ్యాడు ఉమాశంకర్ స్వగ్రామం కంచిరావుపల్లి, పెబ్బేరు మండలం, వనపర్తి జిల్లా ఇతని తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు ఉమా శంకర్ చిన్నప్పటి నుండి క్రీడలపై మక్కువ పెంచుకొని నేడు అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావడం వల్ల తెలంగాణ డ్రైవర్ అసోసియేషన్ సెక్రెటరీ రేవంత్ మరియు జిల్లా అధ్యక్షులు వెంకటేష్ నర్సింహులు అభినందించారు. ఉమాశంకర్ ఆర్కే పరిస్థితిల వల్ల క్రీడల్లో వహించడానికి పేదరికం అడ్డు వస్తుంది వలన ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తనకు అండగా నిలబడితే జాతీయ జట్టు తరపున పాల్గొని అంతర్జాతీయ స్థాయి పోటీలో విజయం తిరిగి వచ్చి తమ జిల్లా పేరును తనకు ప్రోత్సాహం అందించిన వారికి రుణపడి ఉంటూ వారు పేరు ప్రతిష్టలను నలుమూలల తీర్చిదిద్దుతారని ఉమా శంకర్ తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతి

**మక్తల్, జూలై 06(తీన్మార్ న్యూస్):**

నారాయణపేట జిల్లా, మక్తల్ మండలంలో జరిగిన కార్యక్రమానికి జగ్జీవన్ రామ్ కాలనీ యందు జి.నారయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ దళిత నెథలైనా పెరియార్ రామస్వామి, నారాయణ గురూ, సావిత్రీ, జ్యోతిరావ్ పులే, అంబెడ్కర్ పోరాట స్ఫూర్తి తొ చైతన్య మైన ఈ రోజు లొ కుడా మధ్యప్రదేశ్ లాంటి పట్టణంలో ఓ గిరిజన బాలునిపై ముత్రవిసర్జన చెయ్యడం ఇధి కేవలం దళిత గిరిజనులు మచెప్పు చేతల్లోనే ఉండాలన్న హహంకరమె అని భవించడం జరిగినది. ఇట్టి ఈ కార్యక్రమంలో పేధాన్నా, డాక్టర్ శంకర్, భాస్వరజ్, చిన్ని, జె.రాములు, నాగరాజ, అరుణ, నందినీ, కాలనీ వాసులు, తదితరులు పల్గొనినరు.



# భారత సేవాశ్రమ సంఘం సేవలు అభినందనీయం











- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి
- ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ

**రాజాపేట, జూలై 06(తీన్మార్ న్యూస్):**

మండల కేంద్రంలో జడ్పీ పాఠశాలలో గురువారం మదర్ డైరీ డైరెక్టర్ చింతల పూరి రాంరెడ్డి చొరవతో భారత సేవాశ్రమ సంఘం ఆచార్య శ్రీమాత్ స్వామి ప్రణవనందజి మహారాజ్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారత సేవాశ్రమ సంఘం సేవలను అభినందించారు. విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు లక్ష్యసాధన వైపు అడుగులు వేయాలి అని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తుందని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నతమైన పదవులు పొంది తమ పాఠశాలకు తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు, కన్న ఊరికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చింతలపురీ భాస్కర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, ఎంఈఓ జింగిడి కృష్ణ, హెడ్మాస్టర్లు బూరుగు మహేందర్ రెడ్డి, మల్లెమాల, స్థానిక సర్పంచ్ ఆడెపు రమాదేవిశ్రీశైలం, సేవ సహృదయులు కరాటే బాలు, మోత్కుపల్లి ప్రవీణ్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడిగా వల్లంపల్లి శివశంకర్

- ప్రధాన కార్యదర్శి గా రాజు (మాగనూరు) ఎంపిక



**మక్తల్, జూలై 06(తీన్మార్ న్యూస్):**

మక్తల్ నియోజకవర్గం ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం నూతన కమిటీని పట్టణంలోని స్థానిక ఆర్అండ్ బీ అతిథిగృహంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడిగా వల్లంపల్లి శివశంకర్, ప్రధాన కార్యదర్శిగా రాజు (మాగనూరు) ఎంపికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా అంజన్ ప్రసాద్, సలహాదారులుగా దేవసూగురు సురేందర్, వాకిటి అంజయ్య, ఉపాధ్యక్షులుగా తిరుపతి ఆంజనేయులు, అశోక్ (ఉట్కూరు), కోశాధికారిగా తిరుపతి వెంకటేష్, కార్యదర్శులుగా నరసింహ, క్షీరానంద్ (సిద్దు), కార్యవర్గ సభ్యులుగా కార్తీక్, రమేష్, శివ, కృష్ణ జిందప్ప, ప్రదీప్, రామకోటి, జి.లింగప్ప, అశోక్, సందీప్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్ష, ఇతర కమిటీ మెంబర్లను సభ్యులు శాలువా కప్పి సత్కరించారు. ముదిరాజ్ జర్నలిస్టుల ఐక్యతతోపాటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నరేందర్, రాము, వెంకట్రాములు, మామిళ్ళ పృథ్వీరాజ్, వాకిటి అశోక్, నవీన్ కుమార్, ప్రవీణ్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలి

- మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి
- మొదటిరోజు సమ్మెకు -గిరిజన సంఘం మద్దతు



**పెబ్బేరు, జూలై 06(తీన్మార్ న్యూస్):**

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నుండి సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా పెబ్బేరు మండల కేంద్రంలో, తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెకు సీఐటీయూ వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ, గ్రామపంచాయతీ సిబ్బందిని అందరినీ పర్మనెంట్ చేయాలని, కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులు నియమించాలి. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సహజ మరణానికి ఇన్సూరెన్స్ పథకాన్ని ఐదు లక్షల పెంచాలని డిమాండ్ చేస్తూ, ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని, వారంతపు సెలవులు పండుగ సెలవులు జాతీయ అర్జిత సిలువ దినాలను అమలు చేయాలి. ట్రాక్టర్స్ డ్రైవర్ కు పంచాయితీల ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలి. ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలి గ్రామపంచాయతీ సిబ్బందికి అన్ని రకాల కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం, కార్మికులకు పై వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలి. తర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తా ఉన్నాం, తక్షణమే ప్రభుత్వం మొద్దు నిద్రను వీడి కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం, కార్మికుల సమస్యలు పరిష్కారం చేయని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చూస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తా ఉన్నాం ప్రభుత్వం సమస్యలను పరిష్కారం చేసి పంచాయతీ కార్మికులను ఆదుకోవాలని గ్రామపంచాయతీ కార్మికుల పోరాటాలకు సీఐటీయూ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ నాయకులు హనీఫ్ సాయికుమార్ నారాయణ చెన్నమ్మ రమణమ్మ రాములు భాగ్యమ్మ పెబ్బేరు మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బున్యాదిపురం గ్రామానికి రూ.1.33 కోట్లు మంజూరు



**పెబ్బేరు, జూలై 06(తీన్మార్ న్యూస్):**

పెబ్బేరు మండలం బున్యాదిపురం గ్రామ అభివృద్ధికై. ప్రభుత్వం రూ.1. 33 కోట్లు మంజూరి చేసినట్లు సర్పంచు గోవిందమ్మ, మాజీ సర్పంచు వనంరాములు తెలిపారు. యేడాది కిందట సీఎం కేసీఆర్ గద్వాల పర్యటన నిమిత్తం రంగాపురంలో పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి నిధులు ఇవ్వాలని సీఎం ను రాములు కోరారు.

# జిల్లాలో రవాణా కార్యాలయ సేవలు ప్రారంభం






- డ్రైవింగ్, లర్నింగ్ లైసెన్స్ పత్రాన్ని అందచేసిన జిల్లా కలెక్టర్

ములుగు, జులై 06 (తీన్మార్ న్యూస్):

జిల్లాలో నూతనంగా ములుగు నుండి జంగాలపల్లి నేషనల్ హైవే రోడ్ లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రక్కన అద్దె భవనంలో ఏర్పాటు చేసిన రవాణా కార్యాలయంను, సేవలను ప్రాంతీయ రవాణా అధికారి వేణు, ఎంవిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మొదటి డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్స్ పత్రాన్ని వాహన దారునికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి వాహనదారనికి వివిధ అవసరాల కోసం రవాణా సేవలు అందుబాటులో వచ్చాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లా ఏర్పడిన తర్వాత కేటాయించిన టిఎస్ 37 కోడ్ తోనే రిజిస్ట్రేషన్లు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా అధికారి వేణు, ఎంవిఐ శ్రీనివాస్, క్లర్కు మాధవ్, కానిస్టేబుల్ ప్రభాకర్, కార్యాలయ సిబ్బంది, వాహనదారులు తదితరులు ఉన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ఈసీ సభ్యులుగా గోగులమూడి హరికృష్ణ నియామకం



ములుగు, జులై 06 (తీన్మార్ న్యూస్):

జాతీయ మానవ హక్కుల కమిటీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఈసీ మెంబర్ గా ములుగు జిల్లా నూగురి వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గోగులముడి హరికృష్ణను జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియమించారు. ఈ మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు పాల్తియా రాజశేఖర్ నాయక్ అధ్యక్షతన రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎలకంటి రాజు నియామక పత్రాన్ని హరికృష్ణకు అందజేశారు ఈ సందర్భంగా రాష్ట్ర ఈసీ మెంబర్గా నియామకమైన గోగులమూడి హరికృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం తనపై చూపిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పేద ప్రజల పక్షాన నిలబడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉండే జాతీయ మానవ హక్కుల కంపెనీ బలోపేతం చేయడానికి కృషి చేశా కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్ కు, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యకు మరియు రాష్ట్ర నాయకులకు, ములుగు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి వేడుకలు



ములుగు, జులై 06 (తీన్మార్ న్యూస్):

జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ లో గురువారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి వేడుకలను దళిత అభివృద్ధి శాఖ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందరూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ పార్లమెంట్ సభ్యులు పోరిక సీతారాం నాయక్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అన్నారు. భారత ప్రజలకు లభించిన అమూల్యరత్నం అని కొనియాడారు. అంబేద్కర్ సాధించి పెట్టిన రిజర్వేషన్లను అమలుపరచిన ఘనత ఈయనకే దక్కుతుందన్నారు. కార్మిక శాఖ మంత్రిగా, నెహ్రూ మంత్రివర్గంలో పనిచేశారన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను, సేవలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి దళితుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలందరూ రాజకీయంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఎస్సీ డబ్ల్యు ఓ లక్ష్మణ్, డి వై ఎస్ ఓ పివి చారి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, చుంచు రవి, జన్ను రవి, మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ నాయకుడు నెమలి నర్సయ్య మాదిగ, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు దొడ్డేపల్లి రఘుపతి, టిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రాస మల్ల సురేందర్ నాయకులు మల్క రమేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు అలువాల రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు బోడ రఘు, అనిల్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ

- జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య





ములుగు, జులై 06 (తీన్మార్ న్యూస్):

రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సిద్దంగా ఉండేలా చేపట్టిన ఈవీఎంల మొదటి స్థాయి తనఖీ (ఎఫ్ ఎల్ సి) కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఈవియం గోడౌన్ లో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో నిర్వహిస్తున్న ఎఫ్.ఎల్.సి గురువారం చివరిరోజు కావడంతో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఎఫ్.ఎల్.సి ప్రక్రియలో భాగంగా మక్ పోల్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్యా ముందుస్తుగా సిద్దంగా ఉండేలా జూన్ 25 నుండి జూలై 6 వరకు ఎఫ్.ఎల్.సి ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి గణేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి యన్.విజయభాస్కర్, రాజకీయ పార్టీల ప్రతినిదులు కాంగ్రెస్ రైతు కిసాన్ సెల్ అధ్యక్షులు జి .శంకర్,టిఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ వి. శివ సాయిరాం, వై .ఎస్ .ఆర్ టీ.పి డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ ఏ .తిరుపతి, బిజెపి జిల్లా కార్యదర్శి సిహెచ్. మహేందర్ డిప్యూటి తహసిల్దార్లు, ఎస్.కె. అనిస్ ఫాతిమా, జే .మల్లేశ్వరరావు ,జె .మమతా, జె .సురేష్ బాబు, ఎం .మహేందర్, ఆర్. చైతన్య, జబ్బర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మిక ఉద్యోగుల సమ్మెకు ఆర్టిఐపిసి సంపూర్ణ మద్దతు

- ఏటి ఆంజనేయులు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



నంగునూరు, జులై 06 (తీన్మార్ న్యూస్):

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ సిబ్బందిని అందరిని కూడా పర్మినెంట్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని పంచాయతీ కార్మికుల జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ నిర్వహించి వేతనాలు చెల్లించాలని మల్టీపర్పస్ ఉద్యోగ విధానాన్ని రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని ప్రమాదాలలో మరణించినటువంటి కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా గా ఇవ్వాలని పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మిక ఉద్యోగుల జేఏసీ తలపెట్టిన నిరవధిక సమ్మె మొదటి రోజున ఏటి ఆంజనేయులు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12 769 గ్రామపంచాయతీలలో 50 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారని వీరిలో పారిశుద్ధ కార్మికులు డ్రైవర్లు పంపు ఆపరేటర్లు ఎలక్ట్రిషన్స్ కారో బార్లు బిల్ కలెక్టర్లు వివిధ కేటగిరీలలో విధులు నిర్వహిస్తా ఉన్నారు వీరందరూ కూడా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు గ్రామంలో చెత్తాచెదారం కుళ్ళిన జంతు కళేబరాలతో పాటుగా మురికి కాలువలను శుభ్రం చేస్తూ అంటు రోగాల బారిన పడుతున్నారు వీరికి కనీస ఆరోగ్య భద్రత కూడా సరిగా లేకపోవడంతో ఎంతోమంది కార్మికులు ప్రైవేట్ హాస్పిటల్ లో డబ్బులు పెట్టలేక ప్రాణాలను అన్నారు. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరుచుకొని నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు ఎంతో శ్రమను వచ్చి ఎన్నో అవమానాలను భరిస్తూ ప్రతి గ్రామాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచడం జరుగుతుంది. స్వచ్ఛభారత్ లో భాగంగా నిర్మల్ పురస్కార్ అవార్డులు పొందే అవకాశం వచ్చిందంటే అది కేవలం గ్రామపంచాయతీ కార్మికుల వల్లనే అని అన్నారు అలాంటి గ్రామపంచాయతీ కార్మికులకు చాలీసాలని జీతాలతో వారి కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితులకు ఈ ప్రభుత్వం దిగజారుస్తుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి గ్రామపంచాయతీ ఉద్యోగులకు వారు చేస్తున్నటువంటి సమ్మెకు వారు అడుగుతున్నటువంటి న్యాయమైన డిమాండ్లను గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనంగా 18 వేల రూపాయలను ప్రభుత్వం ప్రకటించాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి పూర్తిగా వారందరిని కూడా ప్రభుత్వంలో నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని వారికి ఎంత పెద్ద అనారోగ్యం కారణమైన వారికి అయ్యే ఖర్చు కూడా పూర్తిగా ప్రభుత్వమే భరించే విధంగా ఆరోగ్య భద్రత కార్డులు వెంటనే జారీ చేయాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## జీపీ కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి

- మండల గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె



రాజాపేట, జూలై 06(తీన్మార్ న్యూస్):

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిపి కార్మికుల జేఏసీ రాష్ట్ర వ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో గురువారం రాజపేట మండల జిపి కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు చేపట్టిన సమ్మెకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపి కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం అందక దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో పాలకపక్షం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అదేవిధంగా కార్మిక కుటుంబాలకు ఉద్యోగ భద్రత, ప్రమాద భీమ సౌకర్యం కల్పించి, మల్టీ పర్పస్ పని విధానాన్ని రద్దుచేసి కార్మిక వర్గ ప్రయోజనాలను కాపాడాలన్నారు. జిపికార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలను, ప్రజా సంఘాలను, కార్మిక సంఘాలను ఏకం చేసి ప్రభుత్వం యొక్క దమన కాండను ఎండగడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిపి కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనిల్ కుమార్ రెడ్డి తస్మాత్ జాగ్రత్త

- ఘాటు వ్యాఖ్యలు చేసిన మండల అధ్యక్షులు పాండు

భువనగిరి జిల్లా ప్రతినిధి, జూలై 06(తీన్మార్ న్యూస్):



జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం మాట్లాడుతూ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కంచి మల్లయ్య మాట్లాడుతూ మొన్న జరిగిన ఎమ్మెల్యే అనంతారం గ్రామ అభివృద్ధి పర్యటనలో జరిగిన విషయంలో ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అక్కడ వారి స్వార్థం కోసం దళితుల మహిళలకు మాయమాటలు చెప్పి దళితులను రెచ్చగొట్టే విధంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు చేసినారు. నిన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి నిర్వహించినటువంటి మీడియా సమావేశంలో దళితులను చిన్న చూపు చూస్తున్న పైళ్లా శేఖర్ రెడ్డి ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేసిన అనిల్ కుమార్ రెడ్డి నువ్వు భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ఒకరికి కూడా అధ్యక్షత పదవి ఇవ్వలేదు. జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు హరిప్రసాద్ కూడా దగ్గరికి రానీయకుండా మరియు భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేసిన కోట స్వామి పదవి నుండి తొలగించినావు. నువ్వు దళితులను కించపరిచే విధంగా చేస్తున్నావు. ఎమ్మెల్యే దళితులకు పెద్దపీఠం వేసిన ఘనత ఎమ్మెల్యే పైళ్లా శేఖర్ రెడ్డి తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలో ప్రతి గ్రామాల్లో దళితవాడలో 100% అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే పైళ్లా శేఖర్ రెడ్డి అని, అనిల్ కుమార్ రెడ్డి మళ్ళీ ఎమ్మెల్యే పై అనవసర ఆరోపణలు చేస్తే ఖబర్దార్ బిడ్డా తస్మాత్ జాగ్రత్త అని దళిత మహిళలను రాజకీయంగా వాడుకుంటున్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి దళితులపై నికు రాబోయే ఎన్నికలలో బుద్ధి చెపుతారు అని తెలియజేస్తారని అని అన్నారు. మీ పార్టీ నాయకులు వేరే గ్రూపు కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ రెడ్డి పెయిడ్ వర్కర్స్ తో పని చేసుకుంటున్నారు. పార్టీ సక్కదిద్దుకొక ఎమ్మెల్యే పై ఆరోపణ చేస్తే సహించేది లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ ఎనాబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, అబ్బాగాని వెంకట్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, గూమారి సుధాకర్ రెడ్డి, కుషాంగల రాజు, గంటెపాక జంగయ్య, అందే శంకర్, సుర్వంగా సుభాష్, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు, బర్రె సుదర్శన్, సాదినేని ఉపేందర్, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు పల్లెపాటి రవి కుమార్, సామల చందు, పోల ప్రవీణ్, నాగారం సూరజ్, శివ, వెంకటేష్, యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేశ్ యాదవ్, నాగు, జనగాం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల కృషి అభినందనీయం

ఆలేరు రూరల్, జూలై 06(తీన్మార్ న్యూస్):



యాదగిరిగుట్టకు ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుకు కృషి చేసినందుకు ఆలేరు మండలంలోని కొల్లూరు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జనగం వెంకట పాపిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడి ప్రాంతంలో వైద్య కళాశాల ఏర్పాటు చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వైద్య కళాశాల ఏర్పాటుకు కృషిచేసిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, జిల్లా మంత్రివర్యులు జగదీశ్వర్ రెడ్డి, ప్రభుత్వ విప్ లేరు శాసన సభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రూ.2000 నోట్లు 76శాతం వెనక్కి



న్యూఢిల్లీ : చెలామణిలో ఉన్న రూ.2,000 నోట్లలో 76 శాతం కరెన్సీని ఉపసంహరించుకున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వెల్లడించింది. ఈ పెద్ద నోటును వెనక్కి తీసుకుంటున్నట్లు మే 19న ప్రకటన చేసిన విషయం తెలిసిందే. 2023 జూన్ 30 నాటికి బ్యాంక్‌లకు తిరిగి వచ్చిన మొత్తం నోట్ల విలువ రూ. 2.72 లక్షల కోట్లుగా ఉందని తాజాగా వెల్లడించింది. మార్చి 31 నాటికి రూ.3.62 లక్షల కోట్ల పెద్దనోట్లు చలామణిలో ఉన్నాయి. మే 19 నాటికి రూ.3.56 లక్షల కోట్లు చెలామణిలో ఉండగా.. ఇప్పటి వరకు 76 శాతం రిటర్న్ వచ్చాయని తెలిపింది. మే1 నాటికి మార్కెట్‌లో ఇంకా రూ.84,000 కోట్ల విలువ చేసే రూ.2వేల నోట్లు చెలామణిలో ఉన్నాయి. చెలామణి నుండి తిరిగి వచ్చిన రూ. 2,000 మొత్తం నోట్లలో 87శాతం డిపాజిట్ల రూపంలో ఉండగా, మిగిలిన 13శాతం ఇతర డినామినేషన్ నోట్లలోకి మార్పిడి జరిగిందని రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. కాగా.. 2018-19లో రూ. 2,000 నోట్ల ముద్రణను నిలిపివేసింది. మే19న ఉపసంహరణ ప్రకటన సమయంలో వినియోగదారులకు రూ.2వేల నోట్లు ఇవ్వొద్దని బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రజలు తమ వద్ద ఉన్న నోట్లను మార్చుకునేందుకు సెప్టెంబరు 30వ తేదీ వరకు గడువు ఉందని.. ఆ లోపు నోట్లను మార్చుకోవాలని ఆర్‌బిఐ మరోమారు గుర్తు చేసింది. 2016లో రూ.1000, రూ.500 నోట్ల రద్దు చేసి తర్వాత రూ.2వేల నోట్లను మోడీ సర్కార్ ప్రవేశపెట్టింది. తిరిగి ఎందుకు ఉపసంహరించుకుంటుందో మాత్రం ప్రకటన చేయలేదు.

## ఒకటి కంటే ఎక్కువ బ్యాంకుల్లో అకౌంట్లు ఉంటే ఏమవుతుందో తెలుసా?




ఇటీవల కాలంలో అందరూ ఒకటి కన్నా ఎక్కువ బ్యాంకు ఖాతాలు కలిగి ఉండటానికి ఇష్టపడుతున్నారు. బ్యాంకర్లు కూడా బ్యాంకు ఖాతా ప్రారంభించే ప్రక్రియను సులభతరం చేశాయి. బ్రాంచ్ వరకూ రాకుండానే ఆన్ లైన్ లోనే ఖాతా ప్రారంభించే సదుపాయాన్ని పలు బ్యాంకులు కల్పించాయి. అలాగే కొన్ని బ్యాంకులు పలు ప్రత్యేక వెసులుబాటులు కల్పిస్తుంటాయి. ఈక్రమంలో అందరూ ఒకటి కన్నా ఎక్కువ బ్యాంకుల్లో ఖాతాలు తీసుకుంటున్నారు. ఇది ఆర్థిక పరంగా లావాదేవీలు నిర్వహించడానికి సాయపడుతుంది. ఈ క్రమంలో కొన్ని సందేహాలు సహజంగానే వస్తుంటాయి. అవేంటంటే ఒక వ్యక్తి ఎన్ని ఖాతాలు కలిగి ఉండొచ్చు. దీనికి ఏమైనా పరిమితి ఉందా? లేక ఎన్నైనా ఖాతాలుండొచ్చా? రిజర్వ్ బ్యాంకు నిబంధనలు ఏం చెబుతున్నాయి? చూద్దాం రండి.. వ్యక్తులు ఒక బ్యాంకులో ఒకే ఖాతా కలిగి ఉంటారు. బ్రాంచ్ లు మారినా ఖాతా మారదు. అయితే వివిధ బ్యాంకుల్లో వేరు వేరు ఖాతాలను కలిగి ఉండొచ్చు. దీనికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొన్ని పరిమితులు విధించింది. ఒక్కో వ్యక్తి నాలుగు నుంచి ఐదు ఖాతాలు ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే అవి ఐదు వేరు వేరు బ్యాంకులై ఉండాలి. ఇలా వివిధ బ్యాంకుల్లో ఖాతాలు ప్రారంభించే క్రమంలో మీరు కొన్ని అంశాలను గుర్తుంచుకోవాల్సి ఉంటుంది. అవేంటో చూద్దాం..ఫైనాన్షియల్ ప్లానింగ్.. బహుళ బ్యాంక్ ఖాతాలను కలిగి ఉండటం వలన ఆర్థిక ప్రణాళిక సక్రమంగా చేయలేకపోవచ్చు. ఎందుకంటే అన్ని అకౌంట్లలో మీరు నగదు నిల్వలు, విత్ డ్రాయల్స్ ను ట్రాక్ చేయడం మీకు కష్టతరం అవుతుంది. మీ ఆర్థిక లక్ష్యాల కోసం ప్రత్యేకమైన ఒకే ఖాతాను కలిగి ఉండటం వలన మీరు మీ ప్రణాళిక లేదా లక్ష్యాలను ప్రభావితం చేయకుండా చూసుకోవడంలో మీకు సహాయపడుతుంది.

## జియో భారత్ 4జీ ఫోన్ రూ.999

ఇంటర్నెట్ ఆధారిత 'జియో భారత్' 4జీ ఫీచర్ ఫోన్లను సోమవారం జియో ఆవిష్కరించింది. ఈ ఫోన్ ధర రూ.999. నెలకు (28 రోజులకు) అపరిమిత వాయిస్ కాల్స్, 14జీబీ (రోజుకు 0.5 జీబీ) డేటా కోసం రూ.123 చొప్పున రీఛార్జ్ చేసుకోవాలి. ఏడాదికి అయితే రూ.1234తో రీఛార్జ్ చేసుకుంటే ప్రతినెలా అపరిమిత కాల్స్‌తో పాటు రోజుకు 0.5 జీబీ చొప్పున, ఏడాదికి 168 జీబీ డేటా లభిస్తుందని సంస్థ తెలిపింది. వేరే నెట్‌వర్క్‌ల నుంచి ఈ ఫోన్‌లోకి మారేందుకు మొబైల్ నంబరు పోర్టబులిటీ (ఎంఎన్‌పీ) సదుపాయం కూడా ఉంది. ఇతర ఫోన్లలోని జియో సిమ్‌ను కూడా ఈ ఫోన్‌లో వేసి వాడుకోవచ్చు. ఈ ఫోన్‌లో ఉన్నంత వరకే, రూ.123 ప్లాన్ పనిచేస్తుంది. దేశంలో 2జీ నెట్‌వర్క్ వాడకం పూర్తిగా తగ్గిపోవాలన్న (2జీ ముక్త్ భారత్) లక్ష్య సాధనను వేగవంతం చేసేందుకు కొత్త ఫోన్‌ను తీసుకొచ్చినట్లు సంస్థ తెలిపింది. ప్రస్తుతం దేశంలో 2జీ నెట్‌వర్క్‌తో కూడిన ఫీచర్ ఫోన్లు వినియోగిస్తున్న వాళ్లు ఇప్పటికీ 25 కోట్ల మంది ఉన్నట్లు అంచనా. స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేసే ఆర్థిక స్థితి లేకపోవడమే ఇందుకు కారణం. వారికీ డిజిటల్ సేవల ప్రయోజనాలను అందించేలా జియో భారత్‌ను తీర్చిదిద్దినట్లు సంస్థ పేర్కొంది. మొదటి 10 లక్షల జియో భారత్ ఫోన్లకు బీటా ట్రయల్స్ జులై 7 నుంచి ప్రారంభం అవుతాయి. రిలయన్స్ రిటైల్‌తో పాటు ఇతర ఫోన్ బ్రాండ్లు కూడా (కార్బన్‌తో మొదలవుతుంది) జియో భారత్ ఫోన్లను అభివృద్ధి చేసేందుకు జియో భారత్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించుకోనున్నాయి. అపరిమిత కాల్స్, 2 జీబీ డేటా కోసం ఇతర సంస్థలు నెలకు రూ.179 వసూలు చేస్తుండగా, తాము 30 శాతం తక్కువగా రూ.123 పథకం తెచ్చామని, 7 రెట్లు అధికంగా డేటా అందిస్తున్నట్లు జియో తెలిపింది.


# ఇండియాకు సెమీకండక్టర్ పరిశ్రమ

### చైనా నుంచి తరలనున్న తైవాన్ కంపెనీ

ఇండియాకు మరో టెక్ కంపెనీ రాబోతోంది. చైనాలో ఉన్న తైవాన్‌కు చెందిన సెమీకండక్టర్‌కు చెందిన టెక్ కంపెనీని ఇండియాకు తరలించాలని చూస్తున్నట్టు తెలుస్తోంది. చైనా, తైవాన్‌ల మధ్య సత్సంబంధాలు అంతంత మాత్రంగా కొనసాగుతున్న నేపథ్యంలో త్వరలోనే చైనాలో కొనసాగుతున్న కంపెనీలను తైవాన్ ఇతర దేశాలకు తరలించాలని భావిస్తున్నట్టుగా తెలుస్తోంది. అందులో భాగంగా చైనాలో కొనసాగుతున్న సెమీకండక్టర్ పరిశ్రమలను ఇండియాకు తరలించాలనే యోచనలో తైవాన్ ఉన్నట్టు తెలిసింది. తైవాన్‌ను .. చైనా తన ఆధీనంలోకి తీసుకోవాలని ప్రయత్నిస్తోంది. తైవాన్ హక్కులను చైనా అణచివేస్తోంది. దీనిపై తైవాన్ పోరాటం కొనసాగుతోంది. ఫలితంగా, తైవాన్ టెక్ దిగ్గజం బీజింగ్ నుండి భారతదేశానికి మకాం మార్చాలని నిర్ణయించుకుంది. ఇది భారత్‌కు లభించిన భారీ విజయంగా పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఈ తైవాన్ కంపెనీ సెమీకండక్టర్లతో సహా అధిక డిమాండ్ ఉన్న ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను తయారు చేస్తుంది. ఇప్పుడు ఈ కంపెనీ భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తే సెమీకండక్టర్ చిప్స్ కొరత సమస్య పరిష్కారమవుతుంది. దాంతోపాటు వేలాది మందికి ఉపాధి కల్పించబడుతుంది. అంతే కాకుండా భారత్, తైవాన్ మధ్య సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. తైవాన్ జాతీయ అభివృద్ధి మంత్రి కావో షీన్ క్యూ ఈ విషయంలో ఒక ముఖ్యమైన సూచన ఇచ్చారు. చైనా వైఖరి తైవాన్ పట్ల వ్యతిరేకంగా ఉన్న నేపథ్యంలోనే ఈ టెక్ దిగ్గజం భారత్ వైపు మొగ్గు చూపింది. దీనికి సంబంధించి చర్చలు జరుగుతున్నాయని కావో షైన్ క్యూ చెప్పారు. తైవాన్ కంపెనీ ప్రపంచ సరఫరా నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి భారతదేశం కంటే మెరుగైన మరియు సురక్షితమైన ప్రదేశం మరొకటి లేదని.. భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రానిక్స్. మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా అవతరిస్తోంది. ప్రపంచ సరఫరా గొలుసులో ఆధిపత్యం చెలాయించాలని చైనా సవాలు చేస్తోంది. కంపెనీ వృద్ధి అంచనాల కంటే భారత్‌లో వాణిజ్య స్నేహపూర్వక వాతావరణం మెరుగ్గా ఉందని తైవాన్ ఏషియన్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ క్రిస్టీ సున్ ట్జు తెలిపారు. చైనా, తైవాన్ మధ్య సైనిక ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. తైవాన్‌పై ఆధిపత్యం కోసం చైనా ప్రయత్నాలు గతంలో కంటే ఎక్కువగా ఉన్నాయి. అందువల్ల చైనాలోని తైవాన్ కంపెనీల భద్రతపై ఆందోళన నెలకొంది. దాడులు, అల్లర్ల కారణంగా తైవాన్ కంపెనీలు మరింత నష్టపోయే అవకాశం ఉందని చాలా మంది తైవాన్ పరిశ్రమ నిపుణులు చైనా నుండి భారతదేశానికి వెళ్లడం సురక్షితమైనదని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే భారతదేశంలోని తైవాన్ కంపెనీలు విజయవంతంగా పనిచేస్తున్నాయి.



# ప్రముఖ పారిశ్రామిక వేత్త సీకె మెహతా కన్నుమూత..



రసాయనాల తయారీ కంపెనీ 'దీపక్ నైట్రేట్' వ్యవస్థాపకుడు, ఛైర్మన్ చిమన్‌లాల్ కె మెహతా సోమవారం ఉదయం (జులై 3) కన్నుమూశారు. మెహతా మరణం ఇండియన్ కెమికల్ ఇండస్ట్రీ శోక సంద్రంలో మునిగిపోయింది.గుజరాత్‌లోని అమ్రేలికి చెందిన సీకే మెహతా రసాయన వాణిజ్య (కెమికల్ ఇండస్ట్రీ) పరిశ్రమలో 5 దశాబ్దాలకు పైగా బహుముఖ అనుభవంతో వ్యాపార రంగంలో తనదైన ప్రత్యేక ముద్ర వేశారు. అందుకే ఆయనను మొదటి తరం వ్యవస్థాపకుడిగా పేర్కొంటారు. 1971లో దీపక్ నైట్రేట్‌ను స్థాపణకు, ట్రేడింగ్-తయారీలో తన నైపుణ్యాలతో ముఖ్యపాత్ర పోషించారు. కేవలం రెండేళ్ల వ్యవధిలోనే 20 రెట్లు అధికలాభాలు అర్జించింది. ఆ సంస్థకు బలమైన పునాది వేసిన ఘనత ఆయనదే. ప్రస్తుతం ఆయన తర్వాత తరం సంస్థను నడిపిస్తున్నప్పటికీ, దీపక్ గ్రూప్‌కు చైర్మన్‌గా మార్గనిర్దేశం చేస్తోంది మాత్రం మెహతనే. ఆయన కుమారుడు మౌలిక్ మెహతా సీఈవోగా వ్యవహరిస్తున్నారు.

సామాజిక మార్పులకు అతీతంగా సంస్థను ముందుకు నడపడంతో మెహతా మేటి. అనేక సీఎస్ఆర్ ప్రోగ్రామ్‌లను ప్రారంభించడంలో, దీపక్ ఫౌండేషన్‌ను స్థాపించడంలో మెహతా కీలకపాత్ర పోషించారు. గడచిన 40 ఏళ్లలో ఆరోగ్యం, విద్య, సాంఘిక సంక్షేమ రంగాలలో దేశవ్యాప్తంగా 2 మిలియన్లకు పైగా నిరుద్యోగులకు జీవనోపాధి కల్పించారు. ఇండియన్ కెమికల్ ఇండస్ట్రీ అభివృద్ధిలో మెహతా కృషి ప్రతిబింబిస్తుంది. ఇక దీపక్ నైట్రేట్ 100కి పైగా ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది. వ్యవసాయ రసాయనాలు, రంగులు, రబ్బరు, ఫార్మాస్యూటికల్స్, స్పెషాలిటీ, ఫైన్ కెమికల్స్ వంటి రసాయనాలను ఉత్పత్తి చేస్తుంది. రసాయన పరిశ్రమలో స్థానిక ఉత్పత్తిదారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల మధ్య ఈ కంపెనీ ఇటీవల లాభపడింది. బీఎస్ఈలో దీపక్ నైట్రేట్ షేర్లు 0.48 శాతం తగ్గి 2,163 వద్ద ట్రేడు కొనసాగుతోంది.



## గృహోపకరణాలపై ఏకంగా 75శాతం వరకూ తగ్గింపు..

ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్ ఫారం ఫ్లిప్ కార్ట్ మరో సేల్ తో ముందుకొచ్చింది. ఫ్లిప్ కార్ట్ బిగ్ బచత్ దమాల్ సేల్ పేరిట ఈ సేల్ నడుస్తోంది. జులై ఒకటో తేదీ నుంచి ఈ సేల్ ప్రారంభం అయ్యింది. ముఖ్యంగా అన్ని రకాల గృహోపకరణాలపై అద్భుతమైన ఆఫర్లు ఉన్నాయి. ఏకంగా 75శాతం వరకూ తగ్గింపును అందిస్తున్నట్లు ఫ్లిప్ కార్ట్ ప్రకటించింది. ఒకవేళ మీరు ఫ్యాన్లు, కూలర్లు, ఎయిర్ ఫ్రైయర్స్, మైక్రోవేవ్స్, వాటర్ ప్యూరిఫైర్స్ వంటివి కొనుగోలు చేయాలంటే ఇదే మీకు మంచి అవకాశం. అంతేకాక హెచ్ డీఎఫ్సీ బ్యాంక్ క్రెడిట్ కార్డు లేదా డెబిట్ కార్డ్ వినియోగదారులకు ఈఎంఐ లావాదేవీలపై రూ. 5250 వరకూ అదనపు తగ్గింపును పొందవచ్చు. ఈ సేల్ జూలై మూడో తేదీ అర్థరాత్రి వరకూ అందుబాటులో ఉంటుంది. గృహోపకరణాలు రోజూ వారి జీవితంలో ప్రతి ఒక్కరికీ అవసరమే. ఫ్లిప్ కార్ట్ అందిస్తున్న ఈ సేల్ ఓ గోల్డెన్ చాన్స్ అని చొప్పొచ్చు. ఇంట్లో బాగా ఉపయోగపడే వస్తువులు నమ్మశక్యం కానీ ధరలో లభిస్తున్నాయి. ఫ్లిప్ కార్ట్ అందిస్తున్న ఈ సేల్ మిస్ చేసుకోవద్దు. అతి తక్కువ ధరలకు లభిస్తున్న బెస్ట్ వస్తువులను మీకు పరిచయం చేస్తున్నాం ఓ లుక్కేయండి..బజాజ్ 23ఎల్ కన్వెక్షన్ అండ్ గ్రిల్ మైక్రోవేవ్ ఓవెన్.. దీనిపై ఏకంగా 46శాతం డిస్కౌంట్ ను ఫ్లిప్ కార్ట్ అందిస్తోంది. ఈ బజాజ్ మైక్రోవేవ్ ఓవెన్ అనేది బేకర్స్ కి పర్ ఫెక్ట్ ఎంపిక. ఇందులో కన్వెక్షిన్ అండ్ గ్రిల్ ఆప్షన్ కూడా ఉంది. దీనిలో ఐదు రకాల పవర్ లెవెల్స్ అందుబాటులో ఉన్నాయి. దీని ధరలో రూ. 94,99గా ఉంది.ప్రెస్టీజ్ అట్లాస్ 3.0 ప్లస్ ఇండక్షన్ కుక్ టాప్.. దీనిపై కూడా 43శాతం డిస్కౌంట్ లభిస్తోంది. 1600వాట్ల సామర్థ్యం కలిగిన ఈ ఇండక్షన్ కుక్ టాప్ ధర ఫ్లిప్ కార్ట్ సేల్లో రూ. 1799గా ఉంది. వోల్టాస్ ఏసీ.. 1.5టన్నుల 3 స్టార్ స్ప్లిట్ ఏసీపై ఏకంగా 51శాతం డిస్కౌంట్ లభిస్తోంది. రూ. 69,999గా ఉన్న దీని ధర ఫ్లిప్ కార్ట్ సేలో కేవలం రూ. 33,999కే లభిస్తోంది. దీనిలో కాపర్ వైర్ తో పాటు ఆటో రీస్టార్ట్, స్లీప్ మోడ్ వంటి ఫీచర్లు ఉన్నాయి.పిజియాన్ ఫేవరెట్ జ్యూస్ మిక్సర్ గ్రైండర్.. దీనిపై ఏకంగా 63శాతం తగ్గింపు ఉంది.

# వరల్డ్ కప్ రెండో బెర్త్ ఎవరిదో..?

ఈ ఏడాది భారత్ వేదికగా వన్డే వరల్డ్ కప్ జరగబోతుంది అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోని అటు అభిమానులు అందరూ కూడా వేయికళ్లతో ఈ మెగా టోర్నీ కోసం వేచి చేస్తున్నారు.అయితే అక్టోబర్ 5వ తేదీ నుంచి ప్రారంభం కాబోయే




వరల్డ్ కప్ కోసం అన్ని జట్లు కూడా వేచి చూస్తున్నాయి. కానీ మరికొన్ని జట్లు మాత్రం అటు వరల్డ్ కప్ లో అధికారిక మ్యాచ్ లు ఆడటం కోసం ప్రస్తుతం క్వాలిఫైయర్ మ్యాచ్ ఆడుతూ ఉన్నాయి అని చెప్పాలి. ఈ క్రమంలోనే ఈ క్వాలిఫైర్ మ్యాచ్ లలో భాగంగా ఇప్పటికే శ్రీలంక ఇక వరల్డ్ కప్ లో అధికారిక మ్యాచ్ లు ఆడెందుకు అర్హత సాధించింది. అదే సమయంలో వరుస పరాజయాలతో సతమతమైన కొన్ని జట్లు అటు వరల్డ్ కప్ లో ఆడే అవకాశాన్ని కోల్పోయాయి అని చెప్పాలి. అయితే ఇంకొన్ని టీమ్స్ మాత్రం ఇంకా వరల్డ్ కప్ లో ఆడటం కోసం అర్హత సాధించే పనిలో నిమగ్నమయ్యాయ్.ఈ క్రమంలోనే ఇప్పటికే ఇక రెండు స్థానాల కోసం జరిగిన పోటీలో శ్రీలంక ఒక స్థానాన్ని కైవసం చేసుకోగా.. ఇక రెండవ స్థానాన్ని సొంతం చేసుకోబోయే జట్టు ఏది అన్నది హాట్ టాపిక్ గా మారిపోయింది అని చెప్పాలి. అయితే ఇలా వరల్డ్ కప్ రెండో బెర్తుని కన్ఫర్మ్ చేసుకోబోయే జట్టు ఏది అన్న విషయం పై నేడు క్లారిటీ రాబోతుంది అని చెప్పాలి. అయితే జింబాబ్వేవరల్డ్ కప్ నుంచి నిష్క్రమించడంతో ప్రస్తుతం స్కాట్లాండ్ జట్టుకి అవకాశాలు మెరుగయ్యాయి. కాగా నేడు నెదర్లాండ్స్ తో స్కాట్లాండ్ జట్టు ఒక మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్లో భాగంగా స్కాట్లాండ్ గెలిస్తే నేరుగా వరల్డ్ కప్ కి అర్హత సాధిస్తుంది అని చెప్పాలి. ఒకవేళ నెదర్లాండ్ విజయం సాధిస్తే మాత్రం నెట్ రన్ రేట్ కీలకంగా కానుంది అని చెప్పాలి. అయితే స్కాట్లాండ్ కన్నా బెటర్ రన్ రేట్ సాధిస్తే నెదర్లాండ్ అర్హత సాధిస్తుంది. ఒకవేళ మ్యాచ్ రద్దయిన అటు వరల్డ్ కప్ కి స్కాట్లాండ్అర్హత సాధిస్తుంది అని చెప్పాలి.

## వరల్డ్ కప్‌కు క్వాలిఫై కాలేదని..




ఈ ఏడాది భారత్ వేదికగా వన్డే వరల్డ్ కప్ జరగబోతుంది. ఈ క్రమంలోనే ఈ వన్డే వరల్డ్ కప్ కు సంబంధించిన షెడ్యూల్ను కూడా ఐసీసీ ఇటీవల విడుదల చేసింది అన్న విషయం తెలిసిందే ఈ క్రమంలోనే ఏ తేదీన ఏ ప్రత్యర్థిని ఎదుర్కోబోతున్నాము అనే విషయంపై కూడా ప్రతి జట్టుకి క్లారిటీ వచ్చింది. ఈ క్రమంలోనే ఏ మైదానంలో మ్యాచ్ ఉంటుంది అనే దానిపై కూడా స్పష్టత ఉండటంతో ప్రత్యర్థులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పదునైన వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి అన్ని జట్లు. ఇక ఈ మెగా టోర్నీలో భాగంగా అటు టీమిండియా టైటిల్ ఫేవరెట్ గా బరిలోకి దిగిపోతుంది అన్న విషయం తెలిసిందే.అయితే ఇప్పటికే ఎనిమిది జట్లు వన్డే వరల్డ్ కప్ లో ఆడేందుకు నేరుగా అర్హత సాధించాయి.. కానీ మరో రెండు స్థానాల కోసం అటు కొన్ని జట్లు క్వాలిఫైయర్ మ్యాచ్ లు ఆడుతున్నాయి అన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పటికే క్వాలిఫైయర్ మ్యాచ్ లలో సత్తా చాటిన శ్రీలంక అటు వరల్డ్ కప్ కోసం అర్హత సాధించిన మొదటి టీం గా నిలిచింది అని చెప్పాలి. ఇక వరల్డ్ కప్ కోసం క్వాలిఫై అయ్యే రెండో టీం ఏది అన్నది కూడా హాట్ టాపిక్ గా మారిపోయింది. అదే సమయంలో ఇప్పటికీ కొన్ని జట్లు ఇక వరుస పరాజయాలతో చివరికి వరల్డ్ కప్ క్వాలిఫై అయ్యే ఛాన్స్ ను కూడా కోల్పోయిన పరిస్థితి కనిపించింది. ఇలా ఇప్పటికే ఐర్లాండ్వరల్డ్ కప్ రేస్ నుంచి తప్పుకుంది అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఐర్లాండ్ కెప్టెన్ గా ఉన్న ఆండ్రూ బల్బీర్ ని ఇటీవల షాకింగ్ నిర్ణయం తీసుకున్నాడు. తమ జట్టు వరల్డ్ కప్ కు క్వాలిఫై కాకపోవడంతో పరిమిత ఓవర్ల ఫార్మాట్ కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించాడు బాల్బీర్ని. అయితే నేపాల్ తో జరిగిన మ్యాచ్ అనంతరం తన నిర్ణయాన్ని ప్రకటించాడు అని చెప్పాలి. దీంతో ఐర్లాండ్ క్రికెట్ బోర్డు తాత్కాలిక కెప్టెన్ గా స్టెర్లింగ్ ను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా బల్బీర్ ని మూడు ఫార్మాట్లలో 89 మ్యాచ్లకు కెప్టెన్గా వ్యవహరించాడు.

## బంగ్లాకు ఆఫ్ఘన్ ఝలక్

బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లిన ఆఫ్ఘనిస్తాన్ జట్టు తొలి వన్డేలో ఆతిథ్య జట్టుకు ఝలక్ ఇచ్చింది. బంగ్లాదేశ్‌తో జరిగిన ఏకైక టెస్ట్‌లో 546పరుగుల తేడాతో ఓడిన ఆఫ్ఘన్ జట్టు బుధవారం జరిగిన తొలి వన్డేలో బంగ్లాదేశ్‌పై 17 పరుగుల తేడాతో గెలిచింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 170పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆఫ్ఘన్ జట్టు 21.4ఓవర్లలో 2వికెట్ల నష్టానికి 83పరుగులు చేసిన అనంతరం వర్షం కారణంగా అర్ధాంతరంగా నిలిచిపోయింది. దీంతో డక్-వర్త్-లూయిస్ పద్ధతిపై ఆఫ్ఘన్ జట్టు గెలిచింది. బంగ్లా జట్టులో హిండోరు(51), లింటన్ దాస్(26) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. ఫారూఖీకి మూడు, ముజీబ్, రషీద్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో ఆఫ్ఘన్ ఓపెనర్లు గుర్బాజ్(22), జద్రాన్(41నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఫారూఖీకి లభించగా.. మూడు వన్డేల సిరీస్‌లో ఆఫ్ఘన్ జట్టు 1-0 ఆధిక్యతలో ఉంది. రెండో వన్డే శనివారం(8న) జరగనుంది.

# 2వ రౌండ్‌లో కశ్యప్ నిష్క్రమణ



కెనడా ఓపెన్ 2023 బిడబ్ల్యుఎఫ్ సూపర్ 500 టోర్నమెంట్‌లో భారత స్టార్ షట్లర్ పారుపల్లి కశ్యప్ పోరాటం ముగిసింది. బుధవారం కాల్గరీలో జరిగిన రౌండవ రౌండ్‌లో చైనాకు చెందిన లీ లాన్ జి చేతిలో ఓటమి చవిచూశాడు.లీ వరుస సెట్లలో 21-17, 22-10 స్కోరుతో కశ్యప్‌ను ఓడించాడు. బిడబ్ల్యుఎఫ్ సింగిల్స్ ర్యాంకుల్లో ఒకప్పుడు 6వ స్థానంలో ఉన్న ఇతడు, ఇప్పుడు 189వ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. కశ్యప్ తన మొదటి రౌండ్ మ్యాచ్‌లో జర్మనీకి చెందిన క్రైస్కాఫెర్‌పై గెలిచాడు. మరోవైపు భారత్‌కు చెందిన ఏకైక పురుషుల డబుల్స్ జోడీ కృష్ణప్రసాద్, విష్ణువర్ధన్ గౌడ్ తమ మొదటి రౌండ్‌లో చైనీస్ తైపీకి చెందిన లుచెన్, చెంజిరే పై వరుస గేమ్‌లలో 21-14, 21-16 స్కోరుతో విజయం సాధించారు. వీరుతదుపరి రౌండ్‌లో ప్రెస్లీ స్మిత్, జి యి చెన్ జోడీని ఎదుర్కొంటారు. మహిళల డబుల్స్‌లో 95వ ర్యాంకులో ఉన్న భారతజోడీ రుతుపర్ణ పాండా, శ్వేత్‌పర్ణపాండా 21-15, 15-21, 9-21 తేడాతో కెనడియన్‌లు జాక్వెలిస్, జెస్లిన్ చేతిలో పరాజయం పాలయ్యారు. పీవీ సింధు,లక్ష్యసేన్ సహా ఇతర భారత టాప్ షట్లర్లు నేడు (బుధవారం) బరిలోకి దిగనున్నారు.

## పాక్ క్రికెటర్లు కీలక నిర్ణయం?



ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా క్రికెట్కు ఉన్న ఆదరణ అంతకంతకు పెరిగిపోతుంది. ఎంతోమంది యువకులు కూడా క్రికెట్ ను ఫ్యాషన్ గా మార్చుకుంటూ.. అంతర్జాతీయ క్రికెట్ లోకి అడుగుపెడుతున్నారు అన్న విషయం తెలిసిందే.అయితే ఒక్కసారి అంతర్జాతీయక్రికెట్ లోకి అడుగుపెట్టిన తర్వాత ఆటగాళ్ల లైఫ్ స్టైల్ ఒక్కసారిగా మారిపోతూ ఉంటుంది. ఎందుకంటే క్రికెట్లో వచ్చే ఆదాయంతో పాటు అటు వాణిజ్య ప్రకటనలు చేయడం ద్వారా కోట్ల రూపాయలు సంపాదిస్తూ ఉంటారు ఆటగాళ్లు. ఈ క్రమంలోనే అటు టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ప్రస్తుతం ఇలా వాణిజ్య ప్రకటనల ద్వారా ఎక్కువగా సంపాదించే క్రికెటర్లలో.. టాప్ ప్లేస్ లో కొనసాగుతూ ఉన్నాడు అని చెప్పాలి. ఎన్నో బ్రాండ్లకు బ్రాండ్ అంబాసిడర్ గా కొనసాగుతూ ఉన్నాడు విరాట్ కోహ్లీ. అయితే కోహ్లీ మాత్రమే కాదు ఇక ప్రపంచ క్రికెట్లో స్టార్ ప్లేయర్లుగా ఉన్న చాలామంది ఇలా వాణిజ్య ప్రకటనల ద్వారా భారీగానే సంపాదిస్తూ ఉన్నారు. అయితే ఇలా క్రికెటర్లు చేసే ప్రకటనల్లో కొన్ని కొన్ని సార్లు బెట్టింగ్ యాప్లకు సంబంధించిన వాణిజ్య ప్రకటనలు కూడా ఉంటాయి అని చెప్పాలి. అయితే కొన్ని దేశాలకు సంబంధించిన క్రికెటర్లు మాత్రం ఇలా బెట్టింగ్ కీ సంబంధించిన ప్రకటనలు చేయడం విషయంలో నిబంధనలు కొన్ని నిబంధనలను పెట్టుకుంటారు. ఈ క్రమంలోనే పాకిస్తాన్ క్రికెటర్లు ఇటీవల కీలక నిర్ణయం తీసుకున్నారు. లంక ప్రీమియర్ క్రికెట్ లీగ్ లో ఆడుతున్న ప్లేయర్లు బెట్టింగ్ కంపెనీల తరఫున యాడ్స్ చేయబోము అంటూ తెలిపారు. కొలంబో స్ట్రైకర్స్ కు ఆడుతున్న బాబర్ తన జెర్సీపై ఎలాంటి బెట్టింగ్ యాడ్ ఉండోద్దని నిర్వాహకులను కోరారు. అయితే ఇది తమ సాంప్రదాయాలకు విరుద్ధం అంటూ విజ్ఞప్తి చేశారు. బాబర్ మాత్రమే కాకుండా మరికొంతమంది పాక్ క్రికెటర్లు కూడా ఇక తమ ఫ్రాంచైజీలకు ఇలాంటి విజ్ఞప్తి చేయడం గమనార్హం.

## వెస్టిండీస్ గ్రేట్ ఆండీ రాబర్ట్స్ వ్యాఖ్యలు



జూన్‌లో జరిగిన ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో పేలవ ప్రదర్శన చేసిన రోచహత్ శర్మ బృందాన్ని నిందించిన వెస్టిండీస్ గ్రేట్ సర్ ఆండీ రాబర్ట్స్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశాడు.ఒక ఇంటర్వ్యూలో, మాట్లాడుతూ, భారతదేశం మిగతా ప్రపంచాన్ని తక్కువ అంచనా వేస్తోందని, అచహంకారం వైపుకు ప్రవేశించిందని, ఇది నిరంతరం ఎదురుదెబ్బలకు దారితీస్తుందని హెచ్చరించాడు. 2013లో భారత్ చివరిసారిగా ఐసీసీ ట్రోఫీని గెలుచుకోవడం గమనార్హం అని పేర్కొన్నాడు.కపిల్ దేవ్ నేతృత్వంలోని 1983 ప్రపంచ కప్ గెలిచిన భారత జట్టును లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆ సమయంలో 24 సంవత్సరాల వయస్సులో ఉన్న దేవ్, ఎలాంటి నాయకత్వ అనుభవం లేకుండా గొప్ప విజయాన్ని దక్కించుకున్నాడు. అంతేకాదు, అంతకుముందు 1975, 1979లో జరిగిన రెండు ప్రపంచకప్‌లలో భారత్ కేవలం ఒక్క విజయం మాత్రమే సాధించింది. ఆ రెండు ఎడిషన్లలో వెస్టిండీస్ ట్రోఫీని గెలుచుకుంది. అలాంటి వెస్టిండీస్‌ను ఓడించి కప్ గెలవడం వారి అదృష్టమనే అని చెప్పుకొచ్చాడు. 1983 ప్రపంచ కప్‌లో, జింబాబ్వేతో పాటు వెస్టిండీస్, ఆస్ట్రేలియాతో భారత్ ఆడింది.ఈ ఫార్మాట్ ప్రకారం లీగ్ దశలో అన్ని జట్లు ఒకదానితో ఒకటి రెండుసార్లు ఆడాలి. ఈ క్రమంలో రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన విండీస్‌ను భారత జట్టు 34 పరుగుల తేడాతో ఓడించి అసంభవమైన ఆరంభాన్ని పొందింది. తర్వాతి మ్యాచ్‌లో వారు వారు వెస్టిండీస్ చేతిలో ఓడిపోయినప్పటికీ, జింబాబ్వేను రెండుసార్లు, ఆస్ట్రేలియాను ఒకసారి ఓడించి సెమీస్‌కు చేరుకున్నారు. అక్కడ ఆతిథ్య ఇంగ్లాండ్‌ను ఓడించి కరేబియన్ దిగ్గజాలతో ఫైనల్‌కు సిద్ధమయ్యారు. లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో, మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్, క్రిస్ శ్రీకాంత్‌తో అత్యధిక వ్యక్తిగత స్కోరు 38 పరుగులతో 183 రన్స్‌చేసింది. భారతదేశం గొప్ప ఆరంభాన్ని పొందింది. వెస్టిండీస్‌పై ఒత్తిడిని కొనసాగించింది. విండీస్‌ను 140 పరుగులకే ఆలౌట్ చేసింది. అప్పటి విండీస్ జట్టులో పేస్ దళానికి ఆండీ రాబర్ట్స్ నాయకత్వం వహించడం విశేషం. తమపై విజయంతో భారత్‌ను అదృష్టం వరించిందన్నాడు. 'మేము ఫామ్‌లో ఉన్నాము. కానీ ఒక చెత్తగేమ్ కారణంగా 1983లో భారత్ దశ తిరిగింది. 1983లో రెండు గేమ్‌లను భారత్‌తో ఓడిపోయాము. ఆపై, ఐదు లేదా ఆరు నెలల తర్వాత, మేము భారత్‌ను 6-0తో ఓడించామని గుర్తుచేశాడు. వెస్టిండీస్ తరపున రాబర్ట్స్ 47 టెస్టులు, 56 వన్డేలు ఆడాడు. టెస్టుల్లో 202, వన్డేల్లో 87 వికెట్లు తీశాడు.

## అతనికి కూడా ఓ రోజు వస్తుంది



ప్రస్తుతం టీమిండియా జట్టు వెస్టిండీస్ పర్యటనకు వెళ్లేందుకు సిద్ధమవుతుంది. ఈ క్రమంలోనే అక్కడ మూడు ఫార్మాట్ లలో కూడా సిరీస్ లు ఆడబోతుంది అన్న విషయం తెలిసిందే.అయితే ఇప్పటికే వెస్టిండీస్ పర్యటనలో భాగంగా ఆడబోయే టెస్ట్ సిరీస్ తో పాటు వన్డే సిరీస్ కు సంబంధించిన జట్టు వివరాలను కూడా ప్రకటిస్తూ నిర్ణయం తీసుకుంది టీమిండియా జట్టు. అయితే ఇక ఇటీవలే వెస్టిండీస్తో టి20 సిరీస్ ఆడబోయే జట్టు వివరాలను ప్రకటించింది. ఈ క్రమంలోనే ఇక అందరూ ఊహించినట్లుగానే హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలను అప్పగించింది టీమిండియా. ఇకపోతే వెస్టిండీస్తో జరగబోయే టి20 సిరీస్ లో భాగంగా ఎంతో మంది యంగ్ క్రికెటర్లకు ఛాన్స్ దక్కింది అని చెప్పాలి. ఇలా చాన్స్ దక్కించుకున్న వారిలో గత కొన్ని ఐపిఎల్ సీజన్స్ నుంచి నిలకడైన ప్రదర్శన చేస్తూ ఆకట్టుకుంటున్న తెలుగు క్రికెటర్ తిలక్ వర్మ ఉన్నాడు. ఇక ఈ ఏడాది ఐపిఎల్ లో సంచలన ఇన్నింగ్స్ లతో ఆకట్టుకున్న యశస్వి జైస్వాల్ కూడా టి20 జట్టులో అవకాశం దక్కించుకున్నాడు అని చెప్పాలి. అయితే సూపర్ ఫినిషర్ గా పేరు సంపాదించుకున్న రింకు సింగ్ కీ కూడా జట్టులో చోటు దక్కుతుందని అందరూ భావించారు. కానీ ఊహించని రీతిలో సెలెక్టరు మాత్రం రింకు సింగ్ ని పట్టించుకోలేదు. దీంతో ఇక రింకు సింగ్ అభిమానులందరూ కూడా నిరాశలో మునిగిపోయారు అన్న విషయం తెలిసిందే. అయితే వెస్టిండీస్ పర్యటనలో ఆడబోయే టి20 సిరీస్ కోసం రింకు సింగ్ ను ఎంపిక చేయకపోవడం గురించి భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ స్పందించాడు. త్వరలోనే రింకు కీ టైం కూడా వస్తుంది అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు. అయితే రింకు సింగ్ ని ఎంపిక చేయకపోవడంపై అటు ఫాన్స్ సోషల్ మీడియా వేదికగా షాకింగ్ పోస్టులు పెడుతున్నారు అని చెప్పాలి. రింకు సింగ్ మరో సర్ఫరాజ్ కాకూడదు.. అతనికి ఇప్పుడే అవకాశాలు ఇవ్వాలి అంటూ కామెంట్లు చేస్తూ ఉన్నారు.

## తెలుగు క్రికెట్ ఫ్యాన్స్ ఇప్పుడు ఫుల్ హ్యాపీ?

ఇటీవల కాలంలో ఐపీఎల్ లో రాణించిన ఆటగాళ్లకు అత్తి తక్కువ సమయంలోనే టీమ్ ఇండియాలో చోటు తగ్గడం ఎన్నో రోజుల నుంచి చూస్తూ ఉన్నామ్. ఒకప్పుడు దేశవాళీ క్రికెట్లో రాణించిన ప్లేయర్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు.కానీ ఐపీఎల్ కి పెరిగిపోయిన పాపులరిటిని దృష్టిలో పెట్టుకుని.. ఇక ఐపీఎల్లో రాణించిన ప్లేయర్లకే భారత జట్టులోకి ఎంపిక చేయడం విషయంలో పెద్దపీట వేస్తున్నారు సెలెక్టర్లు. ఈ క్రమంలోనే ఇటీవల కాలంలో టీమిండియాలో యంగ్ క్రికెటర్లు ఎంట్రీ ఇచ్చి సత్తా చాటుతూ ఉన్నారు అని చెప్పాలి. ఇలా ఐపిఎల్ లో ఆడటం ద్వారా వాళ్లే టీమిండియా ఫ్యూచర్ సార్స్ అని నిరూపించుకున్న ఆటగాళ్లలో తెలుగు తేజం తిలక్ వర్మ కూడా ఒకరు అని చెప్పాలి. 2022 ఐపిఎల్ సీజన్లో ముంబై ఇండియన్స్ జట్టు తరఫున అతను అరంగేట్రం చేశాడు. ఇక ఐపీఎల్ లో తన సత్తా ఏంటో నిరూపించాడు. ఒకవైపు ముంబై జట్టు పూర్తిగా విఫలం అవుతున్నప్పటికీ.. తిలక్ వర్మ మాత్రం నిలకడైన ఇన్నింగ్స్ లు ఆడుతూ ఆకట్టుకున్నాడు. దీంతో అతని బ్యాటింగ్ శైలి చూసి అతను తప్పకుండా టీమిండియా కు ఫ్యూచర్ స్టార్ అవుతాడని అందరూ భావించారు. ఐపీఎల్ సీజన్ లో కూడా తిలక్ వర్మ మరోసారి తన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు అని చెప్పాలి. ఇలా తన ఫామ్ తో సెలక్టర్లు దృష్టిని ఆకర్షించిన తిలక్ వర్మ ఇటీవల టీమిండియాలో ఛాన్స్ దక్కించుకున్నాడు. వెస్టిండీస్తో జరగబోయే టి20 సిరీస్ కోసం ఇటీవల జట్టు వివరాలను ప్రకటించింది బీసీసీఐ సెలక్షన్ కమిటీ. అయితే ఈ టి20 సిరీస్ లో భాగంగా తెలుగు క్రికెటర్ తిలక్ వర్మ టీమిండియా కు ఎంపీక అయ్యాడు. ఐపీఎల్ లో 2022 సీజన్లో 397 వరకు 2023 సీసన్ లో 343 పరుగులు చేసి రాణించాడు. అయితే తిలక్ వర్మకి టీమ్ ఇండియా తరపున మూడు ఫార్మాట్లలో ఆడే సత్తా ఉందని కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు పలువురు మాజీ క్రికెటర్లు కూడా అభిప్రాయం వ్యక్తం చేశారు అన్న విషయం తెలిసిందే. ఇక తెలుగు క్రికెటర్ కు టీమిండియాలో ఛాన్స్ దక్కడంతో తెలుగు క్రికెట్ ఫ్యాన్స్ అందరూ అతనికి ఆల్ ద బెస్ట్ చెబుతున్నారు.

PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM